## సచివాలయం ఉద్యోగాల ప్రత్యేకం 2.0



# నవ్యాంధ్రప్రదేశ్ కుటీర పరిశ్రమలు

చేనేత, ఖద్దర్, పట్టు, ఉన్ని, బొమ్మల పరిశ్రమలు

PDF : www.shineindiatktutorial.com

☞ నవ్యాంధ్రప్రదేశ్ వ్యవసాయరంగ అభివృద్ధితో పాటు పారిశ్రామిక అభివృద్ధికి కూడా ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నది.

☞ కోస్తా ఆంధ్రలో పారిశ్రామిక అభివృద్ధి ఎక్కువగా ఉంది. రాయలసీమ ప్రాంతం పారిశ్రామికంగా వెనుకబడి వుంది.



☞ **పరిశ్రమల వార్షిక** సర్వే ప్రకారం రాష్ట్రంలో **12905** పరిశ్రమలు ఉండగా, ఎక్కువగా **గుంటూరు** జిల్లాలో ఉండగా, అతి తక్కువగా **విజయనగరం** జిల్లాలో **278 పరిశ్రమలు** ఉన్నాయి. రాష్ట్రంలో ప్రధాన పారిశ్రామిక కేంద్రాలు **విశాఖపట్నంలో** కేంద్రీకృతమై వున్నాయి.

☞ రాష్ట్రంలో పరిశ్రమలను ఉత్పత్తి ఆధారంగా వ్యవసాయ, **వ్యవసాయేతర, ఖనిజ, ఖనిజేతర, దృశ్య, శ్రవణ** అన్ని రకాలు కలిపి మొత్తం **23 రకాలుగా** విభజించబడి వున్నాయి.

☞ యువ పారిశ్రామికులను ప్రోత్సహించడానికి **APIDC** (ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ) **వెంచర్ కాపిటల్** అనే పథకాన్ని **ప్రపంచబ్యాంక్, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఆఫ్ ఇండియా** ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో పరిశ్రమలను క్రింది రెండు రకాలుగా విభజించవచ్చు.

www.shineindiatutorial.com

## కుటీర పరిశ్రమలు

**చేనేత పరిశ్రమ :** కుటీర పరిశ్రమల్లో చేనేత పరిశ్రమ చాలా పెద్దది. ఉప్పాడ (తూ.గో.), వెంకటగిరి (నెల్లూరు), చీరాల (ప్రకాశం) ముఖ్యమైన ప్రాంతాలు.

**ఖద్దరు పరిశ్రమ :** గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు మంచి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న పరిశ్రమ. శ్రీకాకుళం జిల్లాలోని పొందూరు ఖద్దర్‌కు అఖిల భారత ఖ్యాతి లభించింది.

**పట్టు పరిశ్రమ :** పట్టు పురుగుల గూళ్ళు (కకూన్స్) నుంచి దారం తీస్తారు. అనంతపురం జిల్లాలోని ధర్మవరం, చిత్తూరు జిల్లాలోని మదనపల్లి ఈ పరిశ్రమకు ప్రసిద్ధి.

**ఉన్ని పరిశ్రమ :** ఉన్నితో తివాచీలు, కంబళ్ళు తయారు చేస్తారు.

| | |
|---|---|
| కంబళ్ళకు | అనంతపురం, కర్నూలు లు ప్రసిద్ధి. |
| తివాచీలకు | పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు ప్రసిద్ధి. |
| లేసుల అల్లిక | పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు, నర్సాపురం ప్రసిద్ధి. |




☞ **కొండపల్లి బొమ్మలు :** కృష్ణా జిల్లా కొండపల్లి ఈ పరిశ్రమకు ప్రసిద్ధి. తెల్ల పొనికి కర్రతో బొమ్మలు తయారు చేసి రంగులు అద్దుతారు. పౌరాణిక గాథలను, ఆంధ్రప్రదేశ్ జీవితాలని స్ఫురించే విధంగా ఈ బొమ్మలు తయారు చేస్తారు.




☞ **చందనపు బొమ్మలు :** ఎర్రచందనము కర్రతో చేసే ఈ బొమ్మలు దేశంలోనే కాకుండా అమెరికా, కెనడాలలో ప్రసిద్ధి. తిరుపతి ప్రసిద్ధి.

☞ **ఏటి కొప్పాక ఆట బొమ్మలు :** విశాఖపట్నం జిల్లా ఏటికొప్పాకలో లక్క బొమ్మలకు ప్రసిద్ధి. ఈ ప్రాంతం వరాహా నది ఒడ్డున వున్నది. ఇది చింతలపాటి జమీందారుల పాలనలో వుండేది. **ఈ ప్రాంతానికి నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్, క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, యునెస్కో గుర్తింపు లభించాయి.** వృత్తి నిపుణులు స్థానికంగా లభించే కర్రతో ఆటవస్తువుల బొమ్మలు తయారు చేస్తారు. బాలుర విజ్ఞానము, వినోదాలకు తోడ్పడే బొమ్మలు, చూసేవారిని దృష్టినాకర్షించే బొమ్మలు, రైలు ఇంజన్లు, పండ్లను, పుష్పాలను అనుకరించి బొమ్మలు తయారుచేస్తారు.




www.shrineindiarktutorial.com



- **కొమ్ము దంతపు చెక్కడుపు పరిశ్రమ :** ఈ పరిశ్రమకు విశాఖపట్నం ప్రసిద్ధి. ఏనుగు దంతాలలోను, కొమ్ములలోను దీప స్తంభాలు, దేవతల బొమ్మలు, దువ్వెనలు, సిగరెట్ కేసులు, ఫోటో ఫ్రేములు మొదలైనవి తయారు చేస్తారు.
- **మట్టిబొమ్మలు :** మట్టితోను, కాగితపు గుజ్జుతోనూ తయారయ్యే బొమ్మలకూ మచిలీపట్నం ప్రసిద్ధి.
- **సింహపురి బొమ్మలు :** పింగాణితో తయారు చేసిన సింహపురి బొమ్మలకు నెల్లూరు ప్రసిద్ధి.
- గాజులు, పూసలకు చిత్తూరు జిల్లాలోని పాపానాయుడు పేట, విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం ప్రసిద్ధి.

| | |
|---|---|
| ❖ **కలంకారి, గోల్డ్ కవరింగ్** | మచిలీపట్నం, పెడన (కృష్ణా) |
| ❖ **సంగీత పరికరాలు** | జగ్గయ్యపేట (కృష్ణా), పిఠాపురం (తూ.గో.) |
| ❖ **అగరువత్తుల పరిశ్రమ** | ఏలూరు (తూ.గో.), వేటపాలెం (గుంటూరు) |
| ❖ **కొబ్బరిపీచు వస్తువులు** | ఉభయ గోదావరులు, విశాఖ, శ్రీకాకుళం. |
| ❖ **జరీ చీరలు** | వెంకటగిరి (నెల్లూరు) |
| ❖ **నవారు పరిశ్రమ** | పశ్చిమ గోదావరి |

www.shineindiarktutorial.com

HIT THE BELL ICON
FOR NOTIFICATIONS!

SUBSCRIBE

Use my code
SHINE10
Get 10% Discount!